# నవ్యకవితా రూపం -నానీలు



చలపాక ప్రకాష్

# నవ్య కవితా రూపం - నానీలు

(నానీల 8వ వార్షికోత్సవ సభలో సమర్పించిన
పత్రం, మరియు వ్యాసాలు, సమీక్షలు)



## చలపాక ప్రకాష్

ప్రచురణ : **'రమ్యభారతి'**

1-4/3-36, సంజయ్‌గాంధీ కాలనీ,
విద్యాధరపురం, విజయవాడ-520 012.

నవ్యకవితా రూపం- నానీలు (వ్యాస సంపుటి)

రచన : చలపాక ప్రకాష్

ప్రధమ ముద్రణ : ఆగస్ట్ 2006

కాపీలు : 500

హక్కులు : రచయితవి

వెల : రు.40/-

ప్రతులకు : 1) సి.హెచ్.కృష్ణప్రియ
1-4/3-36, సంజయ్‌గాంధీ కాలనీ,
విద్యాధరపురం, విజయవాడ- 520 012.

2) విశాలాంధ్ర బుక్ హౌస్, అన్ని బ్రాంచీలలోను

ముఖచిత్ర అలంకరణ : కళాసాగర్

ముద్రణ : వాసు ఆఫ్‌సెట్ ప్రింటర్స్,
విజయవాడ

# ప్రత్యేక కృతజ్ఞతలు...



నా సాహిత్య జీవితంలో ఊహించని విధంగా, నా చేత తొలిసారిగా పత్రం రాయించి, 'డాక్టర్ చలపాక ప్రకాష్' అని హాస్యంగా చమత్కరించి, ఆశీర్వదించి ప్రోత్సహించిన ఆచార్య ఎన్.గోపి గారికి...



నా సాహిత్య జైత్ర యాత్రలో నన్ను ప్రోత్సహిస్తూ కొండంత అండగా నిలిచే సాహితీ మిత్రులు శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బయ్య గారికి...

నా నానీ వ్యాసాలకు అత్యధిక స్థలాన్ని కేటాయించి, ప్రచురించి ప్రోత్సహించిన ఆంధ్రప్రభ 'సాహితీ గవాక్షం' సంపాదకవర్గం వారికి...

నా అక్షరాభివందనములు..

హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు...

– చలపాక ప్రకాష్

# నానీల దృ'క్కోణ' సూచిక...


మంచి ప్రయత్నం – డా॥ఎన్.గోపి 5

1) నానీలు–వస్తువైవిధ్యం 7

2) పల్లె ఆత్మ సౌందర్యానికి
'నానీ'లకు అద్దిన సోమేపల్లి 39

3) నానీల కవితారంగంలో
నూతన చరిత్రను స్థాపించిన 'జీవనలిపి' 43

4) నూతన అధ్యాయానికి తెరతీస్తున్న
'ద్వానా' సాహిత్య నానీలు 47

5) 'నానీలలో సూక్తులు, నినాద స్వరాలు 52

6) మరిన్ని కవితా ప్రక్రియలకు స్ఫూర్తినిచ్చిన 'నానీ' 58

7)'సీరియస్‌నెస్'ను పండిస్తున్న 'నానీ' కవయిత్రులు. 61

8) నానీ ప్రక్రియలో హాస్యం, వ్యంగ్యం, చమత్కారం 68

... మరిన్ని నానీ సంపుటాల పరిచయాలు, సమీక్షలు... 77

# మంచి ప్రయత్నం...

- డా॥ ఎన్.గోపి

మాజీ వైస్ ఛాన్సలర్, తెలుగు యూనివర్శిటీ

'నానీలు' రూప ప్రక్రియ పైన పాత్రికేయుడు, రచయిత, కార్టూనిస్టు చలపాక ప్రకాష్ వెలువరిస్తున్న ఎనిమిది వ్యాసాల సంపుటి ఇది. ఒకరకంగా ఈ వ్యాసాలు నానీలపైన గచ్ఛద్వ్యాఖ్యానం (రన్నింగ్ కామెంట్రీ) లాంటివి. ఒక కొత్త కవితా రూపం తొమ్మిదేళ్ళుగా సాగిస్తున్న యాత్రను ఎప్పటికప్పుడు వ్యాఖ్యానిస్తూ సమర్థిస్తున్న సహృదయుడు చలపాక ప్రకాష్. ప్రకాశే అన్నట్టు నానీల ప్రాచుర్య వేగాన్ని పట్టుకోవడం కష్టమే. ఇవాళటి వివరాలు రేపటికి మారిపోతున్నాయి. నానీ గ్రంథాల సంఖ్యా వగయిరా. నిజానికి నానీలు ఏ తెల్లవారుజామునో భళ్ళున విచ్చుకున్న పువ్వులు కాదు. ఆబగా అంతటా వెదజల్లినవీ కాదు. నిబ్బరంగా, స్థిరంగా అఖండదీపాల్లా వ్యాపిస్తున్నాయి. నానీలు పుట్టి తొమ్మిదేళ్ళయ్యింది. అష్టమ వార్షికోత్సవాన్ని సార్థకంగా జరుపుకొని దశమ వార్షికోత్సవం వైపు దూసుకు పోతున్నది. ఒక కవితారూపం చరిత్రలో ఒక దశాబ్ద కాలం తక్కువ సమయమేమీ కాదు. అది వేగంగా ఎక్కి వచ్చిన ప్రక్రియ కాదు. వేగంగా సాగుతున్న ప్రక్రియ. పబలో పుట్టి మఖలో పోవడానికి పునాదులు లేని గమనం కాదిది. నానీల యాత్ర ఇంక చాలా వుంది. దీనివల్ల ఆధునిక తెలుగు కవితా ప్రపంచానికి మేలే జరుగుతుంది. అది కాలం చెప్పబోయే తీర్పు. నేనే ఓ చోట అన్నాను.

**రాసేవరకే**

**పద్యం నీది**

**తర్వాత**

**కాలానికి రాసిచ్చిన వీలునామా!**

నానీల వల్ల నానీల రూపకర్తకు అధినాయకత్వం ఏమీ సిద్ధించదు. గోపీకి నాలుగు దశాబ్దాల సాహిత్య చరిత్ర వుంది. అహంకార రాహిత్యం వల్లనే మంచి సాహిత్య సృష్టి జరుగుతుంది. సాహిత్యేతర కారణాల కంటే సాహిత్య కారణాలే స్వచ్ఛంగా వుంటాయి.

నానీల ప్రేరణతో మరికొన్ని రూపాల రూపకల్పనకు ప్రయత్నం జరిగిందని చలపాక ఓ వ్యాసంలో చెప్పాడు. అది మంచి పరిణామమే. నిజాయితీ లోంచి పుట్టే 'స్పర్ధ' వల్ల సాహిత్యానికి మంచే జరుగుతుంది. కాని, అవి వొట్టి పిల్ల చేష్టలుగా మిగిలిపోరాదు.

'రమ్యభారతి' సంపాదకుడుగా కూడా చలపాక ప్రకాష్ నానీలకు మంచి ఊపునిచ్చాడు. అందుకు అతన్ని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ వ్యాసాల్లో నానీల ప్రయాణ విశేషాలను రికార్డు చేసి రేపటి నానీల విమర్శనా వ్యాసంగానికి ఆకర ప్రాతిపదికను సమకూరుస్తున్నందుకు కూడా ప్రకాశ్ అభినందనీయుడు. ప్రకాశ్ ఇంతవరకూ చిన్నాచితకా 16 పుస్తకాలను ప్రచురించాడు. హైలో అనే కవితాసంపుటి, ప్రేమపోరాటం నవల, హాస్యభిషేకం కార్టూన్లూ వగయిరా. ఇతను ఇంకా పరిణితితో కూడిన విమర్శ సాహిత్యం వెలువరించాలని కోరుకుంటున్నాను. ␦

# నానీలు - వస్తువైవిధ్యం

## పరిచయ పలుకులు

**కా**లంలో అనేకమార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయ్. 'నిదానమే ప్రధానం' అనే నానుడి మార్పుచెంది, ఈనాడు 'ఆలస్యం అమృతం విషం' అన్న చందంగా కాలం అమితవేగాన్ని పుంజుకుంటోంది. పరిగెడుతున్న కాలంతోపాటే మనిషీ తన ఉనికిని కాపాడుకునేందుకు దానిని అందుకునే ప్రయత్నంలో పరుగందుకునే దిశలో విజృంభిస్తున్నాడు. ఈ సందర్భంలో అనేక మానసిక సంఘర్షణలకు లోనవుతున్న మనిషి, తనకున్న కొద్దిపాటి ఖాళీ సమయాన్ని మానసిక ఉల్లాసానికి, ఆహ్లాదపరిచే విజ్ఞాన, వినోద కార్యక్రమాల కోసం పరితపిస్తున్నాడు. అయితే కుంచించుకుపోతున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, చాటభారతంలాంటి మాధ్యమాలకు దూరమై, చిన్న చిన్న సాధనాలనే ఆశ్రయిస్తున్నాడు. అందుకు సాహిత్యరంగమూ అతీతం కాదు. తాను చదివే విజ్ఞాన, వినోద భరితమైన గ్రంథాలలో సైతం చాటభారతం వంటి, చాంతాడు వంటి నిడివితో పుంఖానుపుంఖాలు గల పుటల సంఖ్యను అటకపైకి చేర్చేస్తున్నాడు.

మారుతున్న కాలంతోపాటే మనిషీ మారాలి. తన అభిరుచుల్ని అందుకు తగ్గట్టుగా మలుచుకొని కాలాన్ని అందుకునే ప్రయత్నాన్ని అధిగమించాలి. చరిత్రలోకి ఇంకిపోయిన కవితాశాఖల్ని పట్టుకొని ఊగిసలాడటం తెలివైన సాహితీకారుడి లక్షణం కాదు. మారుతున్న కాలగమనంలో ఏర్పడుతున్న ఆధునిక ధోరణులను ఆకళింపు చేసుకొని, వాటియొక్క ప్రయోజనా ఫలాల్ని సాహిత్య ప్రపంచానికి అందించే ప్రయత్నం చేసి తీరాలి. లేదంటే ఆధునిక ప్రపంచవేగంలో సాహితీకారుడి ఉనికిని కోల్పోయే ప్రమాదం పొంచి వుంది. అటువంటి ప్రమాదకర పరిస్థితుల నుండి ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో కవితా ప్రక్రియను బయట పడేసిన అత్యాధునిక ప్రక్రియ 'నానీ' ప్రక్రియ. 1997 సంవత్సరంలో 'వార్త' ఆదివారం అనుబంధం ద్వారా తెలుగు సాహిత్య చరిత్రలో ఒక ప్రక్రియగా పురుడు పోసుకున్న ఈ 'నానీ', తెలుగింట బుడతడుగా అల్లరి చేసి, తదుపరి 'నానీ-నీవి-మనవి' అని నిర్వచించిన 'నానీ' సృష్టికర్త

ఆచార్య ఎన్.గోపి అనుభూతుల పరవళ్ళు దశదిశలా పరివ్యాప్తి చెందాయి. ఒక్కరితో ప్రారంభమైన ఈ నాలుగుపాదాల నానీ, నలుదిక్కులా నవఉద్యమ కవితాశక్తిగా ఎదిగి, ఈ రోజు తెలుగు పాఠకుల హృదయాలలో నవ్య కవితా ప్రక్రియగా సుస్థిరస్థానాన్ని పొందగలిగింది. వర్ధమాన యువకవులను సైతం ఈ ప్రక్రియ చేపట్టి ఈనాడు నవతరం కవులుగా తీర్చిదిద్దే ప్రసిద్ధ సాధనంగా ఎదుగుతోంది. ఇంతమంది కవులను, పాఠకులను ఈ ప్రక్రియ ఎందుకింతగా ఆకట్టుకోగలిగిందంటే కారణం ప్రధానంగా కాలానికి తగ్గ సమకాలీనతను పుణికిపుచ్చుకోవటం, తక్కువ నిడివిలో ఎక్కువ భావాన్ని ప్రతిఫలింపచేసే లక్షణం కలిగివుండటం, ముఖ్య భూమికను పోషిస్తుండగా సామాన్యులకు సైతం అర్ధమయ్యే భాషలో, భావం వ్యక్తీకరించే తీరులో ప్రత్యేకతను కలిగివుండటం పలువుర్నీ ఆకర్షించే గుణం 'నానీ'లో ప్రస్ఫుటమవుతోంది.

ఒక 'స్వదేశీ' ప్రక్రియను సృష్టించిన ఆచార్య ఎన్.గోపి కేవలం హైకులోను తాత్త్వికత, ప్రకృతితో తాదాత్మ్యం చెందే మౌనం, పరవశంతోనే ఆగిపోక, వివిధ సామాజిక అంశాలనూ స్పృశించే, బలమైన భావద్వేగ లక్షణాలతో 'నానీ' ఆవిర్భవించింది. ఒక కవితాశక్తిగా మారి ఒక సామాజిక ప్రయోజనకారిగా ఆమోద ముద్ర వేసుకోగలిగింది. ఈ 'నానీ' ప్రక్రియ ఇతర తెలుగు కవితా ప్రక్రియశాఖల్లో భిన్నత్వం కలిగి వుండటానికి ప్రధాన లక్షణం 'వస్తువైవిధ్యం'లో బలమైన పునాదిని రూపొందించుకోవటం, వస్తువు రూపురేఖలలో తనదైన భావశైలీ, వస్తు నిర్మాణంలో ఒకవిధమైన ధారాశక్తి, గాఢత, సాంద్రతతో ఒక ఉప్పెనగా ఎగిసిపడే ఉదాత్తగుణం దీనిలో స్పష్టంగా, సూటిగా పాఠకుడి హృదయాలలో తిష్ఠవేసుకో గలుగుతున్నది. ఎటువంటి మకుటం లేని చిన్న పద్యరూపాన్ని కలిగివున్న ఈ 'నానీ', తన సంక్షిప్తీకరణతో సాహితీప్రియుడు కానివాడిని సైతం అలరించిందనటానికి సజీవ సాక్ష్యం విజయవాడలోని సాధారణ బస్సు ప్రయాణికుడితో నానీ చదివించి హృదయంలో భద్రపర్చుకోవడమే కాక మళ్ళీ ఓ సందర్భంలో ప్రస్థావన తేవటం ఆశ్చర్యకరం, ఈ ప్రక్రియకున్న ప్రకాశవంతమైన లక్షణానికి నిదర్శనం. అందుకే ఈ ప్రక్రియ సృష్టికర్త డా॥ ఎన్.గోపి తన 'నానీలు' తొలి సంపుటిలో ఇలా అంటారు. "నానీల్లో వివిధ వస్తువులున్నాయి. సామాజికం, తాత్త్వికం,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2426**

* * *